# తెలంగాణ రాష్ట్ర ఔషధ మొక్కల బోర్డు ద్వారా రాయితీ (subsidy) పొందుటకు రైతులు పాటించవలసిన నియమ నిబంధనలు మరియు విధానము.

- సామూహికంగా చేసిన ఔషధ మొక్కల సాగుకు మాత్రమే రాయితీ లభించును. ప్రతి సమూహం (క్లస్టర్) లో కనీసం 2 హెక్టార్లు/5 ఎకరాలు సాగుచేసి ఉండాలి. ప్రతి సమూహము (క్లస్టర్) తమ సాగుచేసే పొలాలు 15 కిమీ వ్యాసార్ధం పరిధిలో కలిగి ఉండాలి.
- రైతు సమూహం (క్లస్టర్) లో సభ్యులు వారి కులము వివరాలు (OC,BC,SC,ST) రైతుల జాబితాలో సూచించాలి.
- సమూహం (క్లస్టర్) పేరు మీద ధరఖాస్తు, వ్యక్తిగత దరఖాస్తు, ధృవీకరణ పత్రములను http://www.tsmpb.in వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకొవాలి. రాయితీని పొందుటకు పూర్తిచేసిన ధరఖాస్తు సూచించిన పత్రాలాన్నింటిని జతచేసి బోర్డు కార్యాలయంలో స్వయంగా గాని పోస్ట్ ద్వారా గాని నిర్ణీత సమయంలో అందచేయవలెను.

## దరఖాస్తుతో పాటు జతచేయవలసిన పత్రాలు (Documents)

1. సమూహం (క్లస్టర్) పేరు మీద దరఖాస్తు
2. రైతుల జాబితా
3. వ్యక్తిగత రైతు దరఖాస్తు
4. వ్యక్తిగత బ్యాంక్ ఖాతా బుక్ (జిరాక్స్)
5. ఆధార్ కార్డ్ (జిరాక్స్)
6. భూమి హక్కు పత్రము (ఉదా. పట్ట పాస్ బుక్, పహాని, రిజిస్టర్డ్ డాక్యుమెంట్స్ etc జిరాక్స్).
7. కౌలు (lease) తీసుకుంటే కౌలు పత్రము (lease Agreement) పట్టాదారు మరియు కౌలుదారు సంతకముతో పాటు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ జతచేయాలి.

## గమనిక:

- మొదట వచ్చిన దరఖాస్తుకు మొదట రాయితీ ఇవ్వబడును.
- పరిశీలన సమయానికి చేలలో పంటయున్న రైతులకు మాత్రమే రాయితీలు ఇవ్వబడును.
- పరిశీలన సమయానికి పంట తీసివేసిన లేదా పంట లేకపోయిన రైతులు రాయితీకి అర్హులు కారు.
- జాతీయ అయూష్ మిషన్ (NAM), అయూష్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారి నియమ నిబంధనలు అనుసరించి, వారు సూచించిన ఏకరాకు రాయితీ ప్రకారము రాయితీలు ఇవ్వబడును. నిర్ణీత సమయము తరువాత వచ్చిన ధరఖాస్తులు అంగీకరించబడవు.